తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం

7లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 22 అక్టోబరు 2024 8 పేజీలు

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి: ఈ నెల 28న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆటో సంఘం ముద్రించిన కరపత్రాలను బైరాగి పట్టణంలో గల గంధమనేని శివయ్య భవన్‌లో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, కే.రాధాకృష్ణలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి హామీలు బలంగా ఇచ్చి కార్మికులలో ఆశలు పెట్టింద న్నారు. వంద రోజులు దాటుతున్నా హామీలు మరచి సంబురాలు జరుపుకుంటుంది ఇది న్యాయమా అంటూ ఏఐటి యుసి ప్రశ్నిస్తోందని అందుకే కార్మిక వర్గాన్ని కదిలించి హామీలు అమలు కోసం పోరుబాట పట్టేందుకు నడుం బిగించింది సూపర్ సిక్స్ పేరుతో కూటమి మేనిఫెస్టోలో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిందని ఆ సంక్షేమ చట్టంలో ఆటో కార్మికులను ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులను వీధి వర్తక వ్యాపారస్తులను అందరినీ కలిపి అసంఘటితరంగా కార్మిక సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది తిరుపతి తిరుపతి పరిసర ప్రాంతాలలో ఉన్న ఆటో కార్మికులందరూ పెద్ద ఎత్తున కదలి రావాలి అని హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించుకోవటానికి ఎర్రజెండా నాయకత్వంలో పోరుకు సన్నద్ధం కావాలని పిలుపునిస్తున్నదని వారు అన్నారు ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి

2లో

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అమరులైన పోలీసుల కుటుంబాలకు అండగా నిలవాలి
- పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమ్ రావు

విశాలాంధ్ర-చిత్తూరు: విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవడం మన భాద్యత అని, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమ రావు తెలిపారు. సోమవారం చిత్తూరు పోలీస్ మైదానంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఏడాదిలో అమరులైన 216 మంది పోలీసులకు జిల్లా న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాజిల్లా జడ్జి భీమ రావు మాట్లాడుతూ పోలీసులు ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళు తున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలను లోడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. జిల్లాలోని పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదుకుంటామన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అన్నారు. శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తున్న పోలీసులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుం దన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న పోలీసు దళాలపై జరిగిన దురదృష్టకర సంఘటనను గుర్తు చేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని అన్నారు. దేశానికి, సమాజానికి పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ద్వారా వారి ధైర్యం, శ్రేయోభిలాషతను గౌరవిస్తున్నామని అన్నారు. అమరవీరుల త్యాగాలు భారతదేశం కోసం ఇచ్చిన అత్యున్నత సేవల కిందకు వస్తాయని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరం మదిలో దాచుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ, పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణాత్మకమని, వారి స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తుందన్నారు. అమరవీరుల సంస్మరణ ద్వారా ప్రతి ఒక్కరికి దేశభక్తి, విధిపట్ల నిబద్ధత, సేవాభావం వంటి విలువలు తక్కించుకోవాల న్నారు. పోలీసులు దేశ రక్షణకు సమానమైన సేవలను అందిస్తారు. వారి ప్రాణాలు అర్పించడం వల్లే సమాజంలో శాంతి, భద్రతలు కాపాడబడుతున్నాయి అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు చూపిన ధైర్యం, క్రమశిక్షణ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని, వారు చూపిన మార్గంలో కష్టాలను తట్టుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖ

2లో

రెండు వేరువేరు ప్రదేశాల్లో చిరుత పులులు మృతి

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లా యాదమరి మండలం తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో చిరుత పులి మృతిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. సుమారు నాలుగు రోజుల క్రితం ఈ చిరుత పులి మరణించినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. అయితే మరణించిన చిరుత పులికి చెందిన నాలుగు కాళ్లకు సంబంధించి గోర్లను కత్తిరించి తీసుకెళ్లడంతో పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారిని భరణి పరిస్థితిని సంక్షించారు. ఈ చిరుత పులి వేటగాళ్ల పుచ్చుకు బలైందా, లేక పంట పొలాల వద్ద విద్యుత్ షాక్ కు గురై చనిపోయిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. మృతి చెందిన చిరుతపులని సంఘటనా స్థలంలోనే పోస్టు మార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ భరణి మాట్లాడుతూ ఇది చాలా దారుణమైన సంఘటనని, దీనిపై యాదమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత చిరుత పులి మృతిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు.

ప్రమాద వశాత్తు లోయలో పడి చిరుత మృతి..

విశాలాంధ్ర-సోమల: సోమల మండలంలోని అటవీ ప్రాంతం లో ప్రమాద వశాత్తు 12 అడుగుల లోతులో పడి చిరుత పులి మరణించిన సంఘటన చోటు చేసుకుంది. అటవీశాఖ అధికారుల వివరాల మేరకు సోమల మండలం 81 చిన్న ఉప్పర పల్లి గట్టువారిపల్లి సమీపంలో గల చెరువు కోన అటవీ ప్రాంతంలో పశువుల కాపర్లు మేకలు కాసేవారు రోజు లాగా వెళ్లారు ఇరుకైన వంకలో చిరుత పడి ఉండడాన్ని గమనించి వెళ్లి చూసిన తర్వాత చనిపోయి ఉండడాన్ని గమనించారు ఈ విషయాన్ని అటవీ శాఖ

2లో

చిల్లకూరు గ్రామంలో ఉద్రిక్తత



5లో

చిరుత పులులు మృతి

(మొదటి పేజీ తరువాయి) అధికారులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న చిత్తూరు జిల్లా అధికారి ఎస్ భరణి మరియు పుంగనూరు రేంజర్ శ్రీరాములు మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు పరిశీలించిన తర్వాత తిరుపతి జూ పార్క్ నుండి పశు వైద్య అధికారులకు సమాచారం అందించారు. వారు సాయంత్రం సంఘటన స్థలానికి చేరుకున్నారు చేరుకున్నారు. చనిపోయిన పులిని పరిశీలించారు. పులిని గ్రామస్తులు వి ఎస్ ఎస్ వాలంటీర్లు, వీఆర్వో శివకుమార్ సమక్షంలో పంచనామా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిరుత పులి చనిపోయి రెండు మూడు రోజులు అయి ఉండవచ్చు అని తెలిపారు తెలిపారు. ఈ వర్షం కారణంగా పైనుంచి పడిన తర్వాత తలకు బలమైన గాయం తగిలిందని తెలియజేశారు అలాగే వర్షం కారణంగా ఎవరు ఇటువైపు రాకపోవడంతో పులి విషయం తెలియ రాలేదని తెలిపారు. పంచనామ తర్వాత శరీర శరీరంలోని ముఖ్య అవయవాలను తిరుపతి ఫోర్ సెనిక్ ల్యాబ్ కు తరలించారు ల్యాబ్ రిపోర్టు అందిన తర్వాత మిగిలిన విషయాలు తెలియజేస్తామని ఎస్. భరణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ఓఎస్ ఇంద్రాణి, ఆ వులపల్లి ఎఫ్‌బిఓ షాజహాన్ మహేష్, ఈఎస్ఎస్ సభ్యులు రమణ గురుస్వామి అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగాలు చిరస్మరణీయం

(మొదటి పేజీ తరువాయి) నిస్వార్థంగా పనిచేసే సేవా భావం, ధైర్యసాహసాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతా యని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత, శాంతి స్థాపనకు కట్టుబడిన వారని స్పష్టం చేశారు. అదే విధంగా, పోలీసు అమరవీరుల స్మారక స్థూపాలకు ప్రతి ఒక్కరూ ఆరాధనగా నివాళులు అర్పించాలన్నారు. ఈ సందర్భంగా అమరులైన పోలీసు కుటుంబాల వారిని శాలువతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. జి.నాగేశ్వర రావు, చిత్తూరు డి.ఎస్.పి టి.సాయినాథ్, పలమనేరు డి.ఎస్పీ ప్రభాకర్, కుప్పం డి.ఎస్పీ పార్థసారథి, ఏఆర్ డిఎస్పి లు ఇలియాస్ బాషా, మహబూబ్ బాషా, పట్టణంలోని అందరు సి.ఐలు, ఆర్.ఐ.లు, ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఉదయ్ కుమార్ పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఆటో సంఘం నగర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సీఎం చంద్రబాబు నాయుడు భారీగా జరిమానాలను పెంచుతూ గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 ని మరియు 31 నీ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు - మరి ఆ హామీని ఎప్పుడూ అమలుపరుస్తారు. డ్రైవర్లకు5 నుండి 10లక్షల రూపాయలు చంద్రన్న బీమా పాలసీ అమలు చేస్తామని మరి అది ఎప్పుడు. డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి వంద రోజులుపైగా గడిచిన అమలు ఎందుకు చేయటం లేదు ఆటో అండ్ మోటార్ వాహన కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు అందుకే పోరుకు సన్నద్ధమవుతున్నాము. తిరుపతి నగరంలో ప్రమాదకరంగా ఉన్న రోడ్ల ను. ఈ తుఫాన్ వర్షం వల్ల రోడ్లు మరింత అధ్వానంగా తయారయ్యాయని పక్కాగా రోడ్లను వేసేందుకు ఎలాంటి ప్రణాళిక లేదని. ఆటో కార్మికులపై వేధింపులు ఎక్కువవుతున్నాయని ఒకవైపు ట్రాఫిక్ పోలీసులు మరోవైపు ఫైనాన్స్ వారి ఆగడాలు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఈ చలానాలు ఎక్కువగా వేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకుని వచ్చిన ప్రమాదకర క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని కార్మికులకు అండగా ఉండాలని జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొనాలి అని కోరుతున్నాము ఆటోలు కలిగిన మోటార్ వాహన ఎఫ్ సి లు ఫిట్నెస్ లు ప్రైవేటు సంస్థలకు ఇచ్చి రవాణా రంగం మరింత ఆర్థిక భారాలు వేసేందుకు కూటమి ప్రయత్నం చేస్తుందని దేనికి వ్యతిరేకంగా ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్కు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని కోరుతున్నాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు, వైయస్ మణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలనే లక్ష్యం: ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రజల వద్దకు పాలనే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార వేదికను శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో ఒక్కో సోమవారం రోజున నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైసీపీ హయాంలో తొట్టంబేడు మండలంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం రావడంతో తొట్టంబేడుకు మహర్దశ రానుందన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు తొట్టబేడు మండలానికి పలు పరిశ్రమలు వచ్చిన విషయాన్ని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మండలానికి త్వరలో ఏడు నూతన పరిశ్రమలు రానున్నాయని ఆయన చెప్పారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు 33శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు నుంచి గృహ నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ పక్కా గృహం నిర్మించి ఇస్తామన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో రాజీవ్ నగర్ ప్రాంతంలో నిర్మించిన టిడ్కో గృహాలను కూడా లబ్దిదారులకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఇక సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు మధుసూదనరావు, టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, వైసీపీ నేత ఉన్నం వాసుదేవ నాయుడు, పాల సరఫరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ గుద్దూరు మోహన్ నాయుడు, జయచంద్రనాయుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం తిరుపతి జిల్లా నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న ఆశా వర్కర్లు ఏఐటియుసికి అనుబంధంగా ఉన్న ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షురాలు హేమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మునుపు ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిందని అందులో భాగంగా వంద రోజులు దాటిన తర్వాత ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వం మంత్రి లోకేష్‌ని కలిసి ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి అని వినతిపత్రం సమర్పించిందని గతంలో మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరిందని అందుకు స్పందించిన మంత్రి లోకేష్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్‌కి ఆ వినతి పత్రాన్ని ఇచ్చి వారిని పిలిపించి చర్చించమని కోరడం జరిగిందని అందులో భాగంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వం వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఆశా కార్మికులను సమీకరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అందులో పెద్ద ఎత్తున తిరుపతి జిల్లా నుండి పాల్గొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మా జీతాలు 26000 కు పెంచాలని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మీరు నా దృష్టికి తీసుకువచ్చిన మీ సమస్యలు చాలా న్యాయమైనవని పని ఎక్కువ జీతం తక్కువ అని మీరు ఇచ్చిన సమస్యల పైన నా చేతిలో ఉన్నవన్నీ పరిష్కరిస్తానని మిగిలినవి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తిరుపతి పుత్తూరు చంద్రగిరి గూడూరు కాళహస్తి సత్యవేడు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ఆశా కార్మికులు కదిలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారెమ్మ, వాణి, కుమారి, జరీనా, హరిత, ధనమ్మ, మైమునిషా దీపా, మాధవి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం పలు అభివృద్ధి పనులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి తదితరులు భూమి పూజ చేసి సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడి పాలనలో రాష్ట్రం సుభిక్షం గా అభివృద్ధి వైపు పయనించేందుకు కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సిమెంటు రోడ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, చిన్నికృష్ణ, చలపతి, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, కుప్పం కణ్ణన్, నియ్యూ, ఆదిల్ బాషా, మంజునాథ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భర్తను చంపిన భార్యకు జీవిత ఖైదు

విశాలాంధ్ర-చిత్తూరు: అక్రమ సంబంధం వద్దని మందలించిన భర్తపై కిరోసిన్ పోసి నిప్పంటించి హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు విధిస్తూ చిత్తూరు ఎనిమిదవ అడిషనల్ జడ్జ్ శ్రీదేవి సోమవారం తీర్పునిచ్చారు. చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం నరసింహపురం గ్రామానికి చెందిన మునివేలుకు అదే గ్రామానికి చెందిన గోవిందమ్మకు వివాహమైంది వీరికి ఒక కుమారుడు, గోవిందమ్మ ఇతరులతో అక్రమ సంబంధం ఉన్నట్లు గుర్తించిన మునవేలు పలుమార్లు ఈ విషయంగా గొడవపడేవాడు. ఈ క్రమంలో 2017 సంవత్సరం అక్టోబర్ 24వ తేదీ రాత్రి భార్యాభర్తలు గొడవపడ్డారు. తర్వాత మంచం పై నిద్రిస్తున్న మునువేలుపై భార్య గోవిందమ్మ కిరోసిన్ పోసి నిప్పంటించింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ ముని వేలు హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించాడు. దీనిపై పాల సముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేశారు. ఈ కేసు విచారణలో భాగంగా గోవిందమ్మ భర్తను కిరాతకంగా హత్య చేసినట్లు రుజువు కావడంతో జడ్జి ఆమెకి జీవిత ఖైదీ విధిస్తూ తీర్పునిచ్చారు.

గ్రామ సభలను సద్వినియోగపరుచుకోండి

విశాలాంధ్ర-గుడిపాల: గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో జరిగిన అవకతవకలను తిరిగి సవరించుకునే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించడం రైతులకు ఓ వరంలాంటిది. గత ప్రభుత్వంలో హడావుడిగా చేపట్టిన ల్యాండ్ టైటిల్ అక్ట్ లో భాగంగా రైతుల భూములను రీ సర్వే చేసి ఎల్పీఎంలుగా గుర్తించడం ద్వారా అనేకమంది రైతులు తమ భూమి విస్తీర్ణమును సర్వే నంబర్లను మరియు విస్తీర్ణం కోల్పోయి ఇటు వన్ బి, అడంగల్ పొందక అటు బ్యాంకు రుణాలు పొందలేక నానా అవస్థలు పడ్డారు, కూటమి ప్రభుత్వం చొరవతో ఏదైతే రీసర్వే జరిగిన గ్రామాలకు ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించి రైతులకు జాయింట్ ఎల్పీఎంలు, విస్తీర్ణంలో అవకతవకలు, అడంగల్ కరెక్షన్ వంటి సేవలను రేపటి నుంచి జరగబోవు ఈ గ్రామ సభలలో రైతులు తమ అర్జీల ద్వారా ఉచితంగా సేవలను పొందవచ్చని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు, ఇందులో భాగంగా గుడిపాల మండలంలో 13 గ్రామ విలేజ్ లకు గత ప్రభుత్వంలో రీ సర్వే నిర్వహించబడినది వాటిలో జరిగిన రీ సర్వేలను అవకతవకలను సవరించుకొనుటకు షెడ్యూల్ వారీగా ఈ 13 గ్రామాలకు గ్రామసభలు నిర్వహించబడును అందులో మొట్టమొదట గ్రామం నేడు ముటుకూరుపల్లి గ్రామంలో నిర్వహించబడును, పాపసముద్రం, డి.బి పల్లి, వసంతాపురం, కృష్ణ జమ్మా పురం, బందర్ల పల్లి, పసుమంద, చిత్తపార, కిప్పిగానిపల్లి, నంగమంగళం, మరకల కుప్పం, మొగరాల పల్లి, నెంబర్ 5 లక్ష్మాపురం గ్రామాలకు నిర్వహించబడును, కావున ఈ సదావకాసాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాల్సిందిగా తాసిల్దార్ కోరారు.

రొంపిచెర్ల మండలంలో పాడి ఆవు మృతి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలో సోమవారం పాడి ఆవు మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల మండలం బోడిపాటి వారి పల్లి గ్రామపంచాయతీ లోని అమ్మినేనివారిపల్లె లో చోటుచేసుకుంది. వ్యవసాయ పొలం వద్ద ఆవును కట్టి భోజనానికి వెళ్లారు. తిరిగి వచ్చే లోపల ఆవు వికతజీవిగా పడి ఉంది. రైతు గుర్రప చౌదరి తీవ్రంగా విలపించారు. ఆవు విలువ లక్ష రూపాయలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేస్తున్నారని తామే స్వయంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో నాణ్యమైన భోజనమే విద్యార్థులకు పెడుతున్నారని న్యాయవాదులు తెలిపారు. జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తిలోని బాబు అగ్రహారం, బాలికల ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని న్యాయవాదులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికిపాటి రమేష్, రజిని, ప్రజ్ఞశ్రీ, మండల లీగల్ సర్వీస్, సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలం

- చావనైనా చస్తాను గాని చంద్రగిరికి, పార్టీకి చెడ్డ పేరు రానివ్వను
- తప్పు చేసి ఉంటే టవర్ క్లాక్ వద్ద నిలదీయండి
- సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కోసం చంద్రగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం 6 మండలాల నియోజకవర్గస్థాయి నాయకులు, మండల నాయకులు, జనరల్ సెక్రటరీలు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే నానికి ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ముందుగా పోలీసుల అమరవీరుల దినోత్సవంను పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన పోలీసులకు మూడు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ నాని మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం నమోదు రుసుము 100 రూపాయలు మాత్రమే నని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారి సంక్షేమం కోసం పార్టీ ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. ఏదైనా ప్రమాదవశాత్తు కార్యకర్త మృతి చెందినప్పుడు మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు ఇస్తుందని, పార్టీ సభ్యత్వం ఉన్న వ్యక్తికి గతంలో రూ.2 లక్షలకు మారుగా రూ.5 లక్షలు ఆర్థిక చేయూతను పెంచి ఇవ్వటానికి నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు 2015 నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. చంద్రగిరిలో తాను ఎమ్మెల్యేగా గెలవడం వెనుక కార్యకర్తల కృషి ఫలితం ఉన్నదని పులివర్తి నాని అన్నారు. తన గెలుపునకు కృషి చేసిన చంద్రగిరి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాని కుటుంబం ఎక్కడా అవినీతి చెయ్యదని, చేసివుంటే చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద షర్ట్ పట్టుకొని నిలదీయండి అని గతంలో యువగళం సభలో చెప్పానని, ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి అతని అనుచరులు పేటీఎం బ్యాచ్ తన కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించగలరా అని సవాల్ విసిరారు. తన పైన పసలేని ఆరోపణలు చేయటం, బురద చల్లడం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి పనేనని, ఇకనైనా అలాంటివి మానుకోవాలన్నారు. తాను గాని, తన కుటుంబ సభ్యులు కాని ఏ ఒక్క అధికారి వద్ద కూడా లంచం తీసుకోలేదని తెలుపుతున్నానని చెప్పారు. లంచం తీసుకునే కన్నా ఆరోజే చనిపోతాను గాని ఆపని చేయను అని కార్యకర్తల ముందు ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. ఎలాంటి పరిస్థితులలోనూ చంద్రగిరి నియోజకవర్గానికి, చంద్రబాబు నాయుడు, చిన్న బాబు లోకేష్ లకు తల వంపులు తెచ్చే చెడ్డ పనికి తాను పూనుకోనని ప్రకటించారు. పార్టీ సభ్యత్వ నమోదును 100 శాతం చేసేలా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, రాష్ట్ర రైతు నాయకులు ఈశ్వర వాక శివ కోటీశ్వర్ రెడ్డిలతో సహా నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌లు, మహిళలు, యువత, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ సేవలను వినియోగించుకోండి: మేనేజర్

విశాలాంధ్ర-దొరవారిసత్రం: కెనరా బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ ఆర్ హనుమంత్ నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దొరవారిసత్రం మండల పరిధిలోని కెనరా బ్యాంక్ పరిధిలోని ఉన్న ఖాతదారులు బ్యాంక్‌లో ఉన్న వివిధ రకాల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. పంట పొల్లాలపై అతి తక్కువ వడ్డీ రేట్లతో ఇచ్చే రుణాలు అదే విధంగా స్వయం సహాయక సంఘాలు రుణాలు, విద్యార్థులకు కెనరా విద్యా లక్ష్మి రుణాలు, గృహకరణాలు రుణాలు తదితర రుణాలను అర్హులకు కెనరా బ్యాంకు వారు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జీవన జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పింఛన్లు, పబ్లిక్ ప్రవిడెంట్ ఫండ్, తదితర రకాల ఇన్సూరెన్స్‌లను అదే విధంగా ఎన్‌పిఎస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు స్టూడెంట్ అకౌంట్స్ ఉన్నాయి. ఈ అకౌంట్స్‌ను కెనరా బ్యాంక్‌లో తెరవడం ద్వారా విద్యార్థులకు వివిధ కోర్సులు ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలకు కెనరా ఏంజెల్ అకౌంట్స్‌ను ప్రారంభించడం ద్వారా మహిళలకు క్యాన్సర్ వ్యాధి సంభవిస్తే అలాంటివారికి బ్యాంక్ చికిత్స ఖర్చులు అందిస్తుందన్నారు. అదే విధంగా సకాలంలో రుణాలను చెల్లించి బ్యాంక్‌కు తోడ్పాడాలని సూచించారు.

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని కొత్తగుంట జనతా గ్యారేజ్ సమీపంలో ఎదురెదురుగా వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో బురదగాలి కొత్తపాలెం గ్రామానికి చెందిన మురళి అన గొళ్లపాలెం గ్రామానికి చెందిన గగ్గయ్యల ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 సమాచారము ఇవ్వడంతో వారిని వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆహార ఉత్పత్తులు తయారు చేసే సంఘాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం

సత్యవేడు గ్రామీణాభివృద్ధి సంస్థ ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్

విశాలాంధ్ర-సత్యవేడు: ఆహార ఉత్పత్తులు తయారుచేసే స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని సత్యవేడు గ్రామీణాభివృద్ధి సంస్థ (వెలుగు) ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ చెప్పారు. సోమవారం స్థానిక శ్రీశక్తి భవనంలో జరిగిన సంఘ మిత్రుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం డాంగే యాదవ్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులు తయారు చేసే సంఘాలు ఓఎన్‌డిసిలో రిజిస్టర్ చేసుకోవాలి అన్నారు. తద్వారా ఉత్పత్తుకు సంబంధించిన బ్రాండ్‌తోపాటు మార్కెటింగ్ సదుపాయం మెరుగుపడుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే స్వయం సహాయక సంఘాల్లో ఆహార ఉత్పత్తులను తయారు చేసే గ్రూప్ సభ్యులను గుర్తించి ఓఎన్ డిసిలో రిజిస్టర్ చేసుకునేలా సహకరిస్తామన్నారు. అలాగే ఆహార ఉత్పత్తులకు సంబంధించి హయ్యర్ ఆర్డర్ ఎంటర్ప్రైజెస్లో దరఖాస్తు చేసుకుంటే 35 శాతం సబ్సిడీపై బ్యాంకు రుణాలు మంజూరు అవుతుందన్నారు. దీంతోపాటు వివిధ రకాల ఆహార ఉత్పత్తులను ప్యాకింగ్ చేసి విక్రయించే చిరు వ్యాపారస్తులకు 40 వేల రూపాయలు శ్రీనిధి ద్వారా మంజూరవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వెలుగు కోఆర్డినేటర్ పయని, అకౌంటెంట్ కాంచన, మండల మహిళా సమైక్య కార్యదర్శి మంజుల, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో ఘనంగా అమరవీరులకు నివాళి

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్‌టిఎఫ్) కార్యాలయంలో సోమవారం అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరులకు నివాళులర్పించిన టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ మాట్లాడుతూ 1959 అక్టోబరు 21న సీఆర్ పీఎఫ్ డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో చైనా చేసిన మెరుపు దాడుల్లో 16మంది జవాన్లు మరణించిన రోజును సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. గత ఏడాది టాస్క్ ఫోర్సు కానిస్టేబుల్ బి.గణేష్ మరణించడాన్ని ఆయన గుర్తు చేశారు. ఈనెల 31వరకు అమర వీరులను సంస్మరిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని విధులను నిర్వహించాలని సూచించారు. దీనికి ముందు డీఎస్పీ జి.బాలిరెడ్డి గత సంవత్సరం దేశ వ్యాప్తంగా మరణించిన అమర వీరుల పేర్లను చదివి వినిపించారు. కార్యక్రమాన్ని ఆర్ఐ (ఆపరేషన్స్) కే.సురేష్ కుమార్ రెడ్డి నిర్వహించగా, సీఐ సురేష్ కుమార్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఇద్దరు కార్మికుల మధ్య ఘర్షణ-ఒకరు మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు శ్రీసిటీ చెరివి గ్రామానికి సమీపంలో మద్యం మత్తులో ఇద్దరు కార్మికుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో ఝార్ఖండ్ రాష్ట్రం బాత్వా గ్రామానికి చెందిన షికారి ముర్ము(39) మృతి చెందారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి సంభవించింది.శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు కథనం మేరకు వివరాలు ఇలా... శ్రీసిటీ పరిధిలోని చెరివి గ్రామానికి సమీపంలో బాల్ కంపెనీ నడుస్తోంది. దీన్ని పక్కనే షెడ్లలో ఝార్ఖండ్ ఇతర ప్రాంతాలు చెందిన కార్మికులు నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో షెడ్లలో నివసిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు షికారి ముర్ము అక్కడే నివసిస్తున్న మరో కార్మికుడు విక్రమ్ ముర్ము తల్లిని దూషించాడు. దీంతో జీర్ణించుకోలేని కార్మికుడు విక్రమ్ ముర్ము తల్లిని దూషించిన షికారి ముర్ముతో ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో ఘర్షణ పడ్డారు. ఇద్దరూ తాగిన మైకంలో ఘర్షణ పడడంతో షికారి ముర్ము రాయిపై పడ్డారు. ఈ నేపథ్యంలో విక్రమ్ ముర్ము చేతితో షికారి ముర్మును పిడి గుద్దులు గుద్దడం వల్ల షికారి ముర్ము అక్కడికక్కడే చనిపోయారు. మృతి చెందిన షికారి ముర్ముకు నిందితుడు విక్రమ్ ముర్ము వరుసకు చిన్నాన్నే అవుతాడని స్థానికులు చెబుతున్నారు. కాగా సీఐ శ్రీనివాసులు, ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. దీనిపై కాంట్రాక్టు లేబర్ ఏజెన్సీ ప్రతినిధి పురుషోత్తం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఈ సందర్భంగా శ్రీసిటీ శ్రీనివాసులు చెప్పారు. అయితే పరారులో ఉన్న నిందితున్ని త్వరలో పట్టుకుంటామన్నారు.

ఆరోగ్యానికి సేంద్రియ పంటలే మంచివి

- విద్యాశాఖ అధికారిణి శైలజ

విశాలాంధ్ర-ఓజిలి: ఆరోగ్యానికి సేంద్రియ పంటలే మంచివని ఓజిలి మండల విద్యాశాఖ అధికారిణి శైలజ తెలియజేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో డియంయంటి వీర రాఘవయ్య, మండల ఇన్చార్జి జైతున్ బి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలను వారు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కూరగాయలను కొనుగోలు చేసి ఎంఈఓ శైలజ మాట్లాడుతూ బయట బజారులలో అమ్ముతున్న కూరగాయలు ఎక్కువ శాతం విష పూరితమైన పురుగు మందులతో పండించినవని వాటిని తినడం వలన అనేక రకాలైన ఆరోగ్యానికి సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం పకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని ఆమె తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల వలన ప్రజలలో అవగాహన పెరిగి పకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పంటలను వినియోగించడమే కాకుండా ఈ పద్ధతుల ద్వారానే వ్యవసాయం సాగు చేసేందుకు ముందుకు వస్తారని ఆమె తెలియజేశారు. జైతున్ బి మాట్లాడుతూ మా పకృతి వ్యవసాయం సిబ్బంది ద్వారా 15 పంచాయతీలలో ఈ పంటలను సాగు చేస్తున్నామని పండించిన పంటలను ప్రతి సోమవారం మండల పరిషత్ ఆఫీస్ దగ్గర మరియు బయట బజార్లో కూడా మా సిబ్బంది విక్రయిస్తున్నారని ఆమె తెలియజేశారు. ఇంకా ఈ పకృతి వ్యవసాయాన్ని ఎక్కువ పంచాయతీలకు విస్తరింప చేస్తామని ఆమె తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ప్రదర్శించిన కూరగాయలను క్యూ పద్ధతిలో నిల్చుని ప్రజలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది డిజిటల్ యం రాజేష్, యల్‌టు లు ధనుంజయులు, యామిని, చెంచమ్మ, ఐసిఆర్‌పిలు టీ.గురవయ్య, బి. గురవయ్య, ప్రశాంతి, సిద్దమ్మ, మాధురి, రేవతి షబ్బు సాయి ప్రియ, సుమతి, చెంచులక్ష్మి ఉమ, నారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెంలో రూ.20లక్షల్లో నిర్మించనున్న సీసీ రోడ్డు, మురుగు కాలువల పనులను భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు. ఈ కారణంగా పల్లెల్లో సమస్యలు తిష్ఠ వేశాయన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చిన వినతుల మేరకు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, టీడీపీ నేతలు రావిళ్ల మునిరాజా నాయుడు, గుద్దూరు మోహన్ కిషోర్ నాయుడు పాల్గొన్నారు.

పెద్దల చేతులలోని పేదల భూములను విడిపిస్తాం:పాశం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిధిలోని బల్లవోలు గ్రామంలో పేదలనుండి పెద్దలు కబ్జా చేసి దర్జాగా చిరకాలం గా అనుభవిస్తున్న భూములను వారి చెర నుండి విడుదల చేయించి తిరిగి పేదలకు స్వాదీనపరుస్తామని గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సోమవారం బల్లవోలు జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ప్రకటించారు. సీనియర్ నాయకుడు దువ్వూరు క్రిష్ణారెడ్డి ఈ అంశం ప్రస్తావించడంతో పాశం స్పందించారు. సిసి రహదారి భూమి పూజ లో పాశం పాల్గొన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలు దువ్వూరు క్రిష్ణారెడ్డి మరియు ఉపసర్పంచ్ దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాత్రమే జరుగుతాయని దీనిలో ఎలాంటి సందేహం అక్కర్లేదు అని తెలిపారు. జడ్పీటీసీ బిజెపి నాయకులు మన్నెం శీనయ్య, అన్నంరెడ్డి కిరణ్ , తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షుడు ఉఛ్చూరు వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేలటూరు చిరంజీవి, మహిళా నేతలు చెరుకూరి పద్మజ , సుప్రజ , తాహశీల్దారు శ్రీనివాసులు, డ్వామా ఏపిడి , యంపిడివో, ఎపివో , మండల టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన

స్పందించిన సిడిపిఓ కసిరెడ్డి పద్మజా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు వినాయకపురం ఎస్టి కాలనీలో పుత్తూరు న్యాయమూర్తి తనిఖీలు చేసిన తర్వాత వినాయకపురం ఎస్టి కాలనీలో నూతన అంగనవాడి కేంద్రం భవనానికి నిధులు మంజూరు చేసినట్లు ఇన్చార్జి సిడిపిఓ సంధ్య తెలిపారు ఎక్కడ ఏ అంగన్వాడి బిడ్డలు ఇబ్బంది పడినా నా దృష్టికి తీసుకురావాలని ఇంచార్జి సిడిపిఓ విశాలాంధ్ర విలేకరులతో తెలిపారు పుత్తూరు ప్రాజెక్టు పరిధిలో ఎక్కడ అంగనవాడి బిడ్డలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందిస్తానని ఆమె తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అంగన్వాడి కేంద్రంలోని ప్రతిరోజు రూట్ మ్యాప్ తో పరిశీలిస్తున్నాను అలాగే వినాయకపురం ఎస్సీ కాలనీలో అంగన్వాడీ కేంద్రపక్క బిల్డింగ్ కొరకు నిర్మాణాల పనులు జరుగుతున్నాయి.

గ్రామాల అభివృద్ధికే పల్లె పండగ కార్యక్రమం:పాశం

విశాలాంధ్ర-కోట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాసిం.సునీల్ కుమార్ పేర్కొన్నారు. కోట మండలం కేశవరం పంచాయతీ కేశవరం, సిద్దమ్మ కండ్రిగ గ్రామాలలో సోమవారం అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి.నారాలోకేష్, నియోజకవర్గానికి10 కోట్ల రూపాయలు మంజూరు చేసారని దాంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా కేంద్ర సహకారబ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల కన్వీనర్ సర్వోత్తమ్ రెడ్డి, చిల్లకూరు.దశరథ రామిరెడ్డి, చాపల శ్రీనివాసులు,కోటి, తహసిల్దార్ జయజయ రావు,ఎంపీడీవో వేణు, ఎన్ఆర్జిఎస్ ఏపిడి. వరప్రసాద్,ఏపీఎం అనీలా గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తెలిసిన ప్రభుత్వం

రోగుల కోసం భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న రోగులు ఆకలితో ఉండకూడదని, భోజనం కొరకు ఇబ్బందులు పడకూడదని కూటమి పాలనలోని సంక్షేమ ప్రభుత్వం భోజన పథకాన్ని ఏర్పాటు చేసిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ముందుగా చంద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన మండల నాయకులతో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ని సూపరిండెంట్ డాక్టర్ అరుణ వైద్య సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రిబ్బన్ కత్తిరించి ఉచిత భోజన పథకాన్ని ప్రారంభించారు. పులివర్తి నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి మృతి చెందిన వారి పోస్టుమార్టం తిరుపతిలో ఆలస్యం అవుతున్నదని, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో చంద్రగిరిలో నూతనంగా పోస్టుమార్టం గదిని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా సోమవారం నుంచి చంద్రగిరి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఉచితంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వైద్యం పొందుతున్న రోగులకు స్వయంగా భోజనం పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసుపత్రులలో భోజన పథకానికి రూపకల్పన చేసినట్లు తెలియజేశారు. రోగులకు సమయానికి భోజనం చేసి తగిన వైద్యాన్ని పొంది ఆరోగ్య వంతులుగా ఇండ్లకు చేరుకోవాలన్న ప్రభుత్వ ఆకాంక్షను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత, వైద్య బృందం, వైద్య సిబ్బంది, టిడిపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మొక్కలు చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, బాల, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కారుతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలం లోని కాలువపల్లి సమీపంలో 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, నిందితులు పరారైనట్లు పలమనేర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు గుడియాత్తం రోడ్డు సమీపంలో గల కాల్వపల్లి వద్ద ఒక ఇన్నోవా కార్ అనుమానస్పదంగా కనిపించడంతో స్థానికుల ద్వారా సమాచారం రావడంతో డి.ఎస్.పి డేగల ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎస్సై స్వర్ణ తేజ తమ సిబ్బంది తో కలిసి హుటాహుటిన కాలువపల్లి వద్దకు చేరుకోగానే పసిగట్టిన ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసులను చూసి ఇన్నోవా కారును అక్కడే వదిలేసి పరారయ్యారని తెలిపారు. తమ సిబ్బంది కారును పరిశీలించగా అందులో 12 ఎర్రచందనం దుంగలు సుమారు 245 కేజీలు బరువు ఉంటుందని వీటి మార్కెట్ విలువ 15 లక్షలు రూపాయలు, ఇనోవా కారు విలువ 10 లక్షల రూపాయలు వరకు ఉంటుందని తెలిపారు. ఎర్రచందనమును తమిళనాడు రాష్ట్రం నుండి తీసుకువస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పరారైన నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని తొందర్లో వారిని పట్టుకుని అరెస్టు చేస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో రైల్వే క్రాసింగ్ అండర్ గ్రౌండ్ మరమ్మత్తు పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 8.00 గంటల నుండి 10.30 గంటల వరకు గేట్ పుత్తూరు లోని రజక కాలనీ ఓల్డ్ మున్సిపల్ ఆఫీసు ఏరియా, పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డు ఏఎంసీ కళ్యాణ మండపం వరకు, విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడి శంకరన్ ,అర్బన్ ఎఇ జై సాయి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

హైస్కూల్ కు పోర్టబుల్ మైక్ వితరణ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలంలోని పరమేశ్వర మంగళం హైస్కూల్ కు రమాదేవి జ్ఞాపకార్థం ఆమె భర్త రామకృష్ణ పోర్టబుల్ మైక్ ను వితరణగా అందజేశారు. సోమవారం ఆర్ . రమాదేవి ఎస్ ఏ (పిఎస్) సంస్మరణ సభలో ఆమె భర్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు 10వేల 500 రూపాయలు విలువగల పోర్టబుల్ మైక్ ఆయన వితరణగా అందజేశారు. అలాగే గత సవత్సరం ఎస్ఎస్సి ఎక్జమ్ లో ఫస్ట్ మార్క్స్ సాధించిన డి.కీర్తన కు 2వేల రూపాయలు, సెకండ్ మార్క్స్ సాధించిన ఎం.మిత్రకు వెయ్యి రూపాయలు ప్రోత్సాహ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి సోదరులు ఆర్.భాస్కర్ నాయుడు సోదరి ఆర్. ఉమాదేవి పాఠశాల హెచ్ ఎం,టీచర్స్ పాల్గొన్నారు.

బతుకుతెరువుకొచ్చి ప్రాణాలు కోల్పోయిన గిరిజనుడు

విశాలాంధ్ర-చిట్టమూరు: బతుకుతెరువుకొచ్చి ప్రాణాలు కోల్పోయిన గిరిజనుడు.మండల పరిధిలోని కోగిలి గ్రామ పంచాయతీలో ఒక యజమాని రొయ్యల గుంటల వద్ద కాపలాదారుడుగా చేరిన కిష్టయ్య అనే గిరిజనుడు రొయ్యల గుంటల యజమానితో కొద్దిపాటి ఘర్షణ పడి కొద్ది గంటలలోనే శవమై కనిపించడం చుట్టుపక్కల వారిని భయభ్రాంతులకు గురి చేసింది.స్థానికుల కథనం మేరకు గూడూరు ప్రాంతంలోని చెన్నూర్ కి వెళ్లే రోడ్డు మార్గంలో గల గిరిజన కాలనీ నుండి బ్రతుకుతెరువు కోసం భార్యాబిడ్డలను తీసుకొని కోగిలి గ్రామానికి చెందిన ఒక రొయ్యల గుంట యజమాని వద్ద కాపలాదారుడుగా చేరి అతని వద్దనే పని చేస్తూ జీవనం సాగించేవాడు. కొద్దిరోజుల నుండి రొయ్యలగుంట యజమానికి కిష్టయ్యకు మనస్పర్ధలు రావడంతో రొయ్యల గుంటల యజమాని ఆదివారం కిష్టయ్యపై చేయి చేసుకున్నాడని అంతేకాకుండా తన నోటికి వచ్చినట్లు దుర్భాషలాడారని దీన్ని జీర్ణించుకోలేని కిష్టయ్య మనస్థాపానికి గురై ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రొయ్యల గుంటల వద్దనే శవమై కనిపించాడు ఈ విషయమై చుట్టుపక్కల వారికి తెలియనేకుండా కోగిలి గ్రామానికి చెందిన ఒక టక్కు ఆటోని పిలిచి కిష్టయ్య మృతి దేహాన్ని ఆటోలో ఉంచి ఆయన భార్యాబిడ్డలను ఆటోలోనే గూడూరుకు పంపినట్లు స్థానికులు తెలిపారు.గత కొంతకాలం నుండి చిట్టమూరు మండలంలో బతుకుతెరువు కోసం వచ్చిన గిరిజనులు శవాలుగా మారుతుండడంతో రొయ్యల గుంటల వద్దకు వెళ్లాలన్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ విషయమై ప్రజా సంఘాలు గిరిజనులకు న్యాయం చేయాలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎస్సై చిన్న బలరామయ్య వివరణ:

ఈ విషయమై సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారించి విఆర్ఓ కి సమాచారం అందించడం జరిగిందని తదుపరి మృతి దేహానికి శవ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.

20 నుండి 29 వరకు సోషల్ ఆడిట్

విశాలాంధ్ర - పెనుమూరు: పెనుమూరు మండలంలో ఈనెల 20వ తేదీ నుంచి 29వ తేదీ వరకు సోషల్ ఆడిట్ నిర్వహించబడుతుందని ఏపీవో గుణశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పెనుమూరు మండలంలో ఉపాధి హామీ పనులకు సంబంధించినటువంటి సామాజిక తనిఖీని ఈనెల 20వ తేదీ నుండి 29వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి ఉపాధి హామీ పనులను పరిశీలించి వాటి మీద సామాజిక తనిఖీ నిర్వహణ జరుగుతుందన్నారు. 29వ తేదీ ఎంపీడీవో కార్యాలయం ముందు బహిరంగ సభను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి. రిసోర్స్ పర్సన్ గా మల్లికార్జున్ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించి వారి వారి పనులను తనిఖీ రికార్డులను తనిఖీ చేయించుకొని సక్రమంగా రికార్డులు ఉండేటట్లు చూసుకోవా లన్నారు. 29వ తేదీ వరకు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి: ఎమ్మెల్యే విజయ్ శ్రీ

విశాలాంధ్ర –ఓజిలి: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ్‌శ్రీ తెలియజేశారు. సోమవారం మండలంలోని పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని పుణ్య పల్లి పంచాయతీలో 8 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్డు, నెమల్లపూడి పంచాయతీకి 5 లక్షల రూపాయలు పేమెంట్ రోడ్డు, కర్ర బల్లవోలు పంచాయతీకి ఐదు లక్షల రూపాయలు సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి, నిరంజన్, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసరెడ్డి మైనారిటీ సెల్ నాయకులు ఖలీల్, కొప్పుల ముని రాజా, షేక్ కరీముల్లా, గిద్దలూరు భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, మస్తాన్ రెడ్డి, నెల్లూరు సుబ్బారావు, పాడి వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నా భూమిని నాకు ఇప్పించండి

- సబ్ కలెక్టర్ కు విన్నవించిన బాధిత మహిళ

విశాలాంధ్ర–గూడూరు: కోట మండలం రుద్ర వరం గ్రామానికి చెందినా షేక్ జమిల తన 71 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తిని కౌలుకు ఇచ్చిందని, అతను తన భూమి అని అడ్డం తిరుగుతున్నాడు అని బాధిత మహిళ పేర్కొంది. ఈ విషయాన్ని ఆ మహిళ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షానవాజ్‌ల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో సోమవారం ఆ నాయకుల ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జమీల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ షానవాజ్ ఉన్నారు.

యూనివర్సిటీ హక్కులను కాలరాయకండి

వైసీపీ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డా.బి. ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం హక్కులను కాలరాయకండని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్వీయూ స్టేడియంను ప్రైవేటు వాణిజ్య కార్యక్రమాలకు ఇవ్వడంపై తిరుపతిలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన ఒక ప్రైవేటు వాణిజ్య కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం స్టేడియం ను అద్దెకివ్వడంపై అభ్యంతర వ్యక్తం చేస్తూ .. యూనివర్సిటీ స్టేడియంను ప్రైవేట్ వాణిజ్య కార్యక్రమాలకు అద్దెకి ఇవ్వడం,యూనివర్సిటీ స్టేడియం పేరు చెప్పి భారీ ఎత్తున ఎంట్రీ ఫీజు అసలు చేయడం యూనివర్సిటీ నైతిక విలువలను తగ్గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంపై పునః ఆలోచన చేయకపోతే భవిష్యత్తులో అధికారులు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎట్టి పరిస్థితులలో అవినీతి పాల్పడుతున్న అధికారులను ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఓబుల్ రెడ్డి హెచ్చరించారు.

సచివాలయ వ్యవస్థను ప్రక్షాళనం చేయండి

సర్పంచుల సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్, నాగేందర్ రెడ్డి

విశాలాంధ్ర - పెళ్లకూరు : రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకుడు వైవిబి .రాజేంద్రప్రసాద్ పిలుపు మేరకు రాష్ట్రములోని అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు ఆయా జిల్లా కమిటీ నాయకులు సచివాలయ వ్యవస్థ పై వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు కందమూడి శివకుమార్ ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రములో,అవసరానికి మించి ఉద్యోగులు ఉన్నారని, వారికి తగిన పని లేదు, జీతాలు ఇచ్చేది ఒకరు, పని చేయాలని ఆదేశించేది.మరొకరు, హాజరు చూసేది ఒకరు పనితీరు విశ్లేషించేది మరొకరు ఈ విధానం వలన ఉద్యోగులు గందరగోళంలో పడి ఎవరి మాట వినాలో తెలియక సతమతమయ్యారు, ఈ వ్యవస్థ పూర్తిగా రాజ్యాంగమైన మరియు చట్టపరమైన వ్యతిరేకంగా రూపకల్పన చేయబడిందని దీనికి పరిష్కారంగా గ్రామానికి ఒక సచివాలయం ఏర్పాటు చేసి సచివాలయ సిబ్బందిని గ్రామపంచాయతీ ఆధీనంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని గత మూడు సంవత్సరాలుగా గత ప్రభుత్వం చుట్టూ తిరిగి పోరాటాలు చేసి వినతి పత్రాలు ఇచ్చి, ఉద్యమాలు చేసిన ఫలితం లేకపోయిందని, ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అధ్యయనం చేసి సచివాలయ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి పంచాయతీ ల అభివృద్ధికి తోడ్పడే విధంగా చేయగలరని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం:బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఈ నెల 26న ప్రారంభమవుతుందని.. దీనిని విజయవంతం చేద్దాం అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సభ్యత నమోదు కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి ఎమ్మెల్యే బొజ్జల మాట్లా డుతూ ప్రతి రెండేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదు, పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. అందుకనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చారన్నారు. కూటమి నేతలు నిర్లిప్తత వహించకుండా నిత్యం ప్రజల మధ్యకు వెళుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు మనమీద నమ్మకంతో 40 వేల పైచిలుకు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా తనను గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా ప్రజల దగ్గరకి వెళ్లి, ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి క్రియాశీలక సభ్యుడికి ప్రమాద బీమాను వర్తింపజేయనున్నట్టు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు టీడీపీ సభ్యత్వ నమోదు గతంకంటే అధిగమించి, శ్రీకాళహస్తి నియోజకవర్గంను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రధాని మోదీ సహకా రంతో రాష్ట్రాభివృద్ధికి ముందుకు సాగుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందుతున్నాయని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారన్నారు. నాయకులు, కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని, అలాగే సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి నియోజకవర్గంను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

వైసిపి అక్రమ కేసుల్లో కోర్టుకు తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర- కార్వేటినగరం : గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో అప్పటి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని పోలీసులు స్టేషన్ కు తీసుకు రావడంతో అందుకు నిరసనగా కార్వేటినగరం మండలంలోని టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేసినందుకు 22 మంది పై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్‌లు అన్నారు. దీంతో పుత్తూరు కోర్టు చుట్టూ దాదాపుగా ఒకటిన్నర సంవత్సరంగా తిరుగుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తెలుగు తమ్ముళ్లకు సంతోషం లేదని తెలుస్తుంది. ప్రజా ప్రతినిధులు వీరికి ఎలాంటి భరోసా ఇవ్వకపోవడంతో ముఖములో ఆనందం లేదని తెలుస్తుంది దాదాపుగా 22 మంది తెలుగు తమ్ముళ్లు పుత్తూరు కోర్టుకు సోమవారం హాజరయ్యారు.

తిరుమల సమాచారం

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ స్వామి వారి దర్శనానికి ఉదయం 8 గంటల తర్వాత వెళ్ళే భక్తులకు 06 గంటల సమయం ప్రస్తుతం ఎలాంటి కంపార్ట్మెంట్లలో వేచి ఉండాల్సిన అవసరం లేదు నేరుగా వెళ్లి స్వామి వారిని దర్శించుకోవచ్చుఅ నిన్న స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 73,926 స్వామివారికి తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 23,726 నిన్న స్వామివారి హుండీ ఆదాయం 3.87 కోట్లుగా వుంది.

శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి పరకామణి(హుండీ లెక్కింపు) జరిగినది. 116 రోజులకు గాను రూ"67,98, 889/-లు నగదు, విదేశీ కరెన్సీ:- డాలర్స్-131, దిరహమ్స్-160, సౌదీ రియాల్స్-7,ఇంగ్లాండ్ పౌండ్స్-20, సింగపూర్ డాలర్ -30, ఆస్ట్రేలియా-20, కువైట్ దీనార్, ఫేం హుస్లైర్ క్రౌనర్-300, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్-100, యూరో-5 ఆదాయం చేకూరినది. ఈ కార్యక్రమములో తిరుమూరు సుధాకర్ రెడ్డి, దేవస్థానము సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ శాఖ సిబ్బంది, రెవిన్యూ శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ, ఇన్స్పెక్టర్ . శ్రీనివాస బాబు పర్యవేక్షణలో, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ సమక్షంలో లెక్కింపు పూర్తి చేశారు.

చిల్లకూరు గ్రామంలో ఉద్రిక్తత

ఇరువర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామం నందు ఆదివారం రాత్రి ఇరు వర్గాల ఘర్షణతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.మాజీ ఎన్ డి సి సి బి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఇంటి వద్ద గేటుకు తాళం వేసి రాళ్లు రువ్వారు అంటూ వైసీపీ కి చెందిన కొంతమంది కార్యకర్తలు, గ్రామ ప్రజలు కూ టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనోడతో సమాచారం తెలుసుకున్న నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, అర్బన్ సీఐ బాబి తన సిబ్బందితో చిల్లకూరు గ్రామం చేరుకుని సంఘటనకు కారకులైన స్థానికుడు రాకేష్ రెడ్డి టిడిపి నాయకులు లోకేష్, చైతన్య కృష్ణారెడ్డి ని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించే క్రమంలో గ్రామస్తులు ట్రాక్టర్లు ,మోటారు సైకిళ్ళు రహదారికి అడ్డుపెట్టి పోలీస్ వాహనాన్ని అడ్డుకున్నారు, సమాచారం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పార్టీ వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి నాయకులు కావాలని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వీటిని ఎదుర్కొంటామన్నారు. టిడిపి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ గొడవలకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఇవి వారి వ్యక్తిగత విషయాలని, గొడవ పడిన ఇరువురు గతంలో ఒకే పార్టీకి చెందిన వారని, గతంలో గ్రీన్ ప్లే మేనేజర్ ని రాకేష్ రెడ్డి,లోకేష్‌ల చేత దాడి చేయించాడని వారిని పెంచి పోషించింది సత్యనారాయణ రెడ్డి అని గతంలో వారికి ఇవ్వవలసిన డబ్బులు అడగడానికి వస్తే దానికి రాజకీయం అంటగట్టి ఇంత రాద్ధాంతం చేస్తున్నాడని ఈ గొడవలు ఇరుపార్టీలకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు.

హరిజనవాడలో రచ్చబండ

విశాలాంధ్ర- చిల్లకూరు: బల్లవోలు హరిజనవాడలో దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి గుర్తుగా వారి కుమారుడు బల్లవోలు గ్రామ ఉపసర్పంచ్ దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి తమ స్వంత నిధులు షుమారు 4లక్షల రూపాయలతో నిర్మించి హరిజనవాడ అవసరాలకు అందించారు.

పల్లె పండగతో గ్రామాలకు మహర్దశ: నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర - పెళ్లకూరు: గ్రామాలకు మహర్షిశను తెచ్చిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ్ శ్రీ తెలియజేశారు. మండలం లోని చెంబేడు, సీఎం పేట, శిరసునంబేడు గ్రామాలలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలలో సిమెంట్ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎన్ఆర్ఐ జిస్ నిధులతో ప్రభుత్వంలో వేసిన దాఖలాలు లేవని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చంద్రబాబు నాయుడు పాలనలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాలలో అభివృద్ధి పనులను ఉపొందుకోవడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే విజయ్శ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సూళ్లూరుపేట ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, ఎంపీడీవో ప్రమీల రాణి, సంచి కృష్ణయ్య, దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, కందమూడి శివయ్య, మల్లికార్జున్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, వేలూరు రమణయ్య, నాగార్జున, మల్లం విజయ్, ఆరూరు సుబ్రహ్మణ్యం, డిఎస్, ఆరూరు మురళి,గంగయ్య, గుంటపోడి రమణయ్య, రమేష్ రెడ్డి, కృష్ణయ్య, ప్రసాద్ నాయుడు, ఉదయ్ నాయుడు, మురళి నాయుడు, పోలయ్య, అధికారులు ప్రజాతినిధులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్ నాయుడు

27వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్ నాయుడు 27వ వర్ధంతి వేడుకలను సోమవారం చిత్తూరు, తవణంపల్లి మండలం, దిగువమాఘంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్ నాయుడు 27వ వర్ధంతి సందర్భంగా అమర రాజా వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు, మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి దిగువమాఘం గ్రామం నందు గల రాజన్న మెమోరియల్ పార్క్ నందు రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాటూరు రాజగోపాల్ నాయుడు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దిగువమాఘం సర్పంచ్ గోపి, మాజీ సర్పంచ్ కుమార్ నాయుడు రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాళ్ళపల్లి, యల్లంపల్లి సురేష్, గల్లా అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ఏర్పేడు మండలం ఇసుక తాగేలి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి గురవారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఉపాధి హామీ నిధులను 4500 కోట్ల రూపాయలు వినియోగించి పల్లెల్లో సిసి రోడ్లను, మూడు వేల కిలోమీటర్లు తారు రోడ్లు 500 కిలోమీటర్లను నిర్మిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇసుక తాగేలి గ్రామానికి చెందిన మండల మహిళా అధ్యక్షురాలు హంస, గ్రామ సర్పంచ్ గురమ్మ, పార్టీ నాయకులు ముని రామిరెడ్డి, పార్లమెంట్ బీసీ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కుమార్, ఎపిఓ, ఉపాధి అధికారులు సెక్రెటరీ వాసు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: హెల్త్ ఆఫీసర్

విశాలాంధ్ర-తిరుపతి: ప్రజాసమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ పరిష్కార వేదిక కార్యక్రమంలో 32 వినతులు వచ్చాయి. వర్షాలు కురుస్తున్న సమయంలో పారిశుధ్యం మరింత మెరుగ్గా చేపట్టాలని, ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడా నీరు నిలవకుండా చేయడం పట్ల నగరపాలక సంస్థ అధికారులను ప్రజలు ప్రశంసించారు. ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద రోడ్డు పక్కన మద్యం సేవిస్తున్నారు అని, అరికట్టాలని పలువురు వినతులు అందించారు. అన్ని వినతులను హెల్త్ ఆఫీసర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డి.ఈ లు, సెక్రటరీ రాధిక, ఏ.సి.పి బాలాజీ, రమణ, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్,రవి, మేనేజర్ హాసీమ్, అకౌంటెంట్ రమేష్, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం :బొజ్జల సుధీర్ రెడ్డి

ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలే మాకు ముఖ్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వదంతులను, దుష్ప్రచారాలను నమ్మవద్దని, ఎన్నికల్లో ఆదరించి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలే నాకు ముఖ్యం అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆదరించి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేస్తానని, తుది శ్వాస వరకు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి బాటలోనే పయనిస్తానని తెలిపారు. ముక్కంటి ఆలయ మాస్టర్ ప్లాన్‌తో సహా నియోజకవర్గ అభివృద్ధి రూపురేఖలు మారుస్తామని .అవినీతి అక్రమాలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. త్వరలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ తరహాలోనే శ్రీకాళహస్తిలోనూ "హైడ్రా"అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపిస్తామన్నారు. కూటమిలో ఉన్న ఎటువంటి సిఫారసులను పరిగణలోకి తీసుకోనని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమ, మంగళ వారాల్లో నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు "ప్రజా దర్బార్" నిర్వహిస్తామని.. అధికారుల సమక్షంలోనే ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారంగా దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమ నిర్మాణాలు తొలగింపుకు హైడ్రాను శ్రీకాళహస్తికి తీసుకొస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ కబ్జాలు అన్నిటికీ విముక్తి కల్పిస్తామన్నారు. స్థానికులకు శ్రీకాళహస్తి ఆలయంలో దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేదని దర్శ నానికి వెళ్లేవారు ఆధార్ కార్డు తీసుకెళ్లాలని కోరారు. ప్రతి సోమ మంగళ వారలో ఒక్కొక్క మండలంలో ప్రజాదర్బార్ నిర్వ హిస్తూ ప్రజల వద్దకే పాలన తీసుకొస్తామని. శ్రీకాళహస్తీ శ్వర ఆలయంలో స్థానికులకు దర్శనాలు కోసం ఆధార్ కార్డు స్లిప్ విధానం ఇఓ తీసుకున్న నిర్ణయం అని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఈవోతో చర్చించామని స్థానికులకు ఎలాంటి స్లిప్పులు అవసరం లేదని, స్థానికులకు కేటాయించిన సమయంలో ఆధార్ కార్డు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దళారీల నియంత్రణ కోసమే ఆధార్కార్డు తీసుకుం ్మంటూ ఉన్నా మని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలను ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షిం చేది లేదని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పైన వారి అనుచరులు సాగించిన భూదందాలపైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శ్రీకాళహస్తిలో హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే కబ్జా లకు గురైన భూమికి విముక్తి కల్పిస్తామన్నారు. ప్రతి సోమవారం నియోజక వర్గంలోని ఒక్కొక్క మండలంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

న్యాయవాదిపై ఎస్సై దురుసు ప్రవర్తన

సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం నిరసన

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదిగా పనిచేస్తున్న కే. ధర్మప్రసాద్‌పై సబ్‌ఇన్‌స్పెక్టర్ బ్రహ్మనాయుడు దురు సుగా ప్రవర్తించాడన్న ఆరోపణలపై, సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. 18వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో చోటుచేసు కున్న ఈ ఘటనలో, సివిల్ వివాదంపై వివరణ ఇవ్వడానికి పిలిపించిన న్యాయవాది ధర్మప్రసాద్ వివరణతో, ఎస్సై బ్రహ్మనా యుడు సంతృప్తి చెందకపోవడంతో కక్షిదారుల సమక్షంలో అవమానకర పదజాలంతో దుర్భాషలాడినట్లు ఆరోపించారు. అదనంగా, న్యాయవాది వృత్తిని కించపరిచి తీవ్ర పదజాలంతో దూషించాడని న్యాయవాదులు తెలిపారు. తదుపరి, ఇద్దరు కానిస్టేబుళ్ల సహాయంతో న్యాయవాదిని ఎస్సై తన చాంబర్ నుండి బయటకు లాగి నెట్టివేశాడని తెలిపారు. "సివిల్ వివాదంలో మీ జోక్యం ఎందుకు?" అని అడిగినప్పుడు, "నేను ఎస్సైను, నాకే ఎదురు చెబుతావా?" అంటూ ఎస్సై కక్షపూరితంగా వ్యవహరించారని న్యాయవాదుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనకు నిరసనగా సూళ్లూరుపేట న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించారు. అలాగే, ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నామని న్యాయవాదుల సంఘం తెలిపింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, ధర్మాన ప్రసాద్, లోక్కు గణపతి, ప్రసాద్, లక్ష్మయ్య, నత్తం శీను తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఎడుకేషన్ ఎక్సెలెన్స్ -2024

అవార్డును సాధించిన ఆక్సఫర్డ్ మోడల్ స్కూల్



విశాలాంధ్ర - రేణిగుంట:గ్లోబల్ ట్రయంప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ -2024 ఉత్తమ అవార్డు గ్రహీత గా ఎంపిక అయిన విద్యాసంస్థ తిరుపతి జిల్లా లోని రేణిగుంట లో గల ఏకైక విద్యాసంస్థ ఆక్సఫర్డ్ మోడల్ స్కూల్ ఇంతటి ఉత్తమ అవార్డును స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి మురళీకృష్ణ అందుకోవడం జరిగింది. అవార్డును ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవార్డు అందుకోవడానికి సహకరించిన స్కూల్ ఉపాధ్యాయులు మరియు తల్లి దండ్రులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

అంటువ్యాధుల ప్రబలకుండా అవగాహన

విశాలాంధ్ర- యర్రావారిపాళ్యం: భాకరాపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో 9వ,10వ తరగతి విద్యార్థులకు "మీకు తెలుసా" హెచ్ఐవి పైన అంటువ్యాధుల పైన అవగాహన కల్పించారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ హెచ్ఐవి అంటే ఏమిట,అది ఎలా వస్తుంది, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. భాకరాపేట మెడికల్ ఆఫీసర్ ఖ్యాతి మాట్లాడుతూ ఎటిఐ, టిబి, హెచ్‌బిఎస్ ఏజి, విద్యార్థు లకు అవగాహన కల్పించారు. కోర్ సంస్థ ప్రతినిధి శైలజ మాట్లా డుతూ ఏఆర్‌టి మెడిసిన్‌ల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, మెడికల్ ఆఫీసర్ ఖ్యాతి, కోర్ ప్రతినిధిలు తులసి, శైలజ, మహిళా పోలీస్ నసీబ్ జాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర- తడ : మూగ చెవుడు అయిన తన కూతురు ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైందంటూ కారురు గ్రామానికి చెందిన అముధ తడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. తడ ఎస్ఐ కొండప్ప నాయుడు సమాచారం మేరకు కారూరు గ్రామానికి చెందిన కావేరి అముద, నగేష్ కుమార్తె అయిన స్నేహ పుట్టుకతో మూగ చెవుడుగా జన్మించింది. యువతి తల్లి అముద రాత్రి షిఫ్ట్ కావడంతో 18వ తేది ఉదయం ఇంటిలో నిద్ర పోతుండగా ఉదయం 10గంటల ప్రాంతంలో ఇంటినుండి బయటకు వెళ్లిన స్నేహ కనబడక పోవడంతో చుట్టు ప్రక్కల గాలించినా ఆచూకీ లభించక పోవడంతో తడ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాకాల : పాకాల రైల్వేస్టేషన్ నందు సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు సోమవారం ఉదయం రైల్వే స్టేషన్‌లోని మూడో నెంబర్ ప్లాట్ ఫారం నందు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండగా రైల్వే పోలీసులు గుర్తించారు.ఇతని వయస్సు సుమారు 60-70 సంవత్సరాలు ఉంటుందని అతని వద్ద హాస్పిటల్‌కు సంబంధించిన చీటీ లభించిందని అందులో శ్రీనివా సులు వయస్సు 65 సంవత్సరా లుగా ఉన్నదన్నారు. దీనితో పాటు కొన్ని రకాల మందులు ఉన్నాయని ఇతను అనారోగ్యం వలన చనిపోయినట్లు భావిస్తున్నామన్నారు. అతని గురించి సమాచారం తెలిసినవారు పాకాల రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.

అబాకస్ పోటీల్లో ఎల్ఎంపి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అబాకస్ మెంటల్ అర్థమెటిక్ టీచర్ అసోసియేషన్ వారు గత నెల 22వ తేదీన నిర్వహించిన అంతర్జాతీయ ఆన్లైన్ అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తిలోని ఎల్ఎంపి విద్యా సంస్థ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యా సంస్థ నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 27చాంపియన్ ఆఫ్ ఛాంపియన్, ముగ్గురు చాంపియన్స్‌గా నిలిచారు. ఈ విద్యార్థులను సోమవారం విద్యా సంస్థ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అబాకస్ సంస్థ నిర్వాహకురాలు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ట్రైనర్ ఆర్. దివ్య, ఛైర్మన్ మునికుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పుంగనూరు: గ్రామాల్లో అభివృద్ధిని మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ ప్రగతికి అండగా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో మండలంలోని భీమ్‌గాని పల్లి పంచాయతీ పరిధిలోని బోనెపల్లి ఏతూరు పంచాయతీలోని నల్లగుట్లపల్లి గ్రామాల్లోపై కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ జనసేన జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ సిసి రోడ్లకు భూమి పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో ప్రగతి సాధించడం కోసం కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇప్పటికే గ్రామాల అభివృద్ధి కొరకు దాదాపు 600 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో గ్రామాల అవసరమైన అన్ని పనులను చేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్

టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ ధ్యేయంగా చేసుకుని, క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఆధునీకీకరించబడిన 12 ద్విచక్ర వాహనాలను ఈరోజు తిరుమల సిఆర్ఓ కార్యాలయం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జెండా ఊపి, ప్రారంభించారు.ఈ సందర్భంగా టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకూడదనే ముఖ్య ఉద్దేశంతో తక్షణ చర్యలలో భాగంగా ఈరోజు అధునాతన సాంకేతిక పరికరాలు అమర్చిన 12 ట్రాఫిక్ ద్విచక్ర వాహనాలను ప్రారంభించామన్నారు. నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలో భక్తుల వాహనాలను పార్క్ చేయిస్తే ట్రాఫిక్ సమస్య ఏర్పడదని, ఈ ప్రణాళికను జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో తిరుమల ట్రాఫిక్ పోలీసు వారు అమలు చేస్తారన్నారు. తిరుమల ట్రాఫిక్ సమస్యపై అధ్యయనం చేయుటకు పోలీసు, టిటిడి విజిలెన్స్ అధికారులు నిపుణులతో కూడిన కమిటీని ఇదివరకే ఏర్పాటు చేయడం జరిగింది వారు ప్రతిపాదించిన స్వల్పకాలిక ప్రణాళికలో భాగంగా ఈరోజు ఈ వాహనాలను ప్రారంభించామని, త్వరలో దీర్ఘకాలిక ప్రణాళికను నివేదిస్తారని, నివేదిక మేరకు పోలీసు, టీటీడీ విజిలెన్స్ మరియు ఇతర శాఖల భాగస్వామ్యంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సమీకృత వ్యవస్థను తిరుమలలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు వేలాది వాహనాలు తిరుమలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ చేయుటకు తిరుమల ట్రాఫిక్ పోలీసులు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులను ప్రోత్సహిస్తూ ప్రస్తుతం విధుల్లో ఉన్న 12 ద్విచక్ర వాహనాలకు జిపిఎస్ సిస్టం, ఫ్లాష్ లైట్, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం, సైరన్ వంటి ఆధునిక సాంకేతికత పరికరాలను అమర్చి ఆధునీకీకరించడం జరిగిందన్నారు.తిరుమలను 5 జోన్లుగా విభజించి, ప్రతి జోన్లో ఒక ట్రాఫిక్ మొబైల్ నిరంతరం ఉండే విధంగా నియమించి వారి జోన్ లో ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ సూచనల మేరకు పనిచేస్తారన్నారు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వాహనాల ఫోటోలు తీసి, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా జరిమానాలు విధించేటట్లు పనిచేస్తారు. పోలీస్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణలో వీరు విధులు నిర్వహిస్తారన్నారు ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పి విజయ శేఖర్, సిఐలు హరిప్రసాద్ తిరుమల ట్రాఫిక్, విజయ్ కుమార్ తిరుమల వన్ టౌన్, శ్రీరాముడు తిరుమల టు టౌన్, ఎస్సైలు మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే నెలవల

విశాలాంధ్ర-సూళ్ళూరు పేట: గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని సూళ్లురుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం దొరవారిసత్రం మండల పరిధిలోని మినమలమూడి, శ్రీధనమల్లి, తోగరమూడి గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమాని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు పనిచేస్తామన్నారు. మినమలమూడి, శ్రీధనమల్లి, తోగరమూడి పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామాలల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి టెంకాయి కొట్టి సంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు,టిడిపి మండల ఉపాధ్యక్షులు పి మనోహర్ రెడ్డి,నాయకులు రాజేంద్రప్రసాద్,ఇట్లగుంట రత్నయ్య, సుధాకర్, మున్నేయ్య, రవీంద్రరెడ్డి, ఎంపిడివో గోవర్ధన తదితరులు నాయకులు అధికారులు ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి

-తహసీల్దారుకు సీపీఐ వినతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం డివిజను కార్యదర్శి మించల శివకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య, మించల శివకుమార్ మాట్లాడుతూ... శ్రీకాళహస్తి మండలం మద్దిలేడు రెవిన్యూ సర్వేనెంబరు:1లో 26 ఎకరాలు ప్రభుత్వ భూమిని దళితులకు ఇవ్వాలన్నారు. రామాపురం దళితులకు ఇచ్చిన భూములు సర్వే జరిపి వారి భూమి వారికి చూపించాలన్నారు. భగత్ సింగ్ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. నారాయణపురం పంచాయతీ ముళ్ల పూడిలో కాలువ పొరంబోకు స్థలం ఆక్రమించి లే-అవుట్ కు రోడ్లు వేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు రాజయ్య, మణి, రమణయ్య, పెంచలయ్య, మహిళలు పాల్గొన్నారు.

నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో సోమవారం లోతువాని గుంట ప్రభుత్వం ఉన్నతపాఠశాలనందు నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు హెచ్ఐవి(ఎయిడ్స్)పై అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్,క్షయ వ్యాధి సంబందం గూర్చి,సుఖవ్యాధులు,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి తెలియజేశారు. ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ,మీద్వారా తెలియని వాళ్లకు తెలియ జేయమని విద్యార్థులను కోరారు.ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపా ధ్యాయురాలు అన్నామణి,పాఠశాల అధ్యాపక బృందం, ఓఆర్ డబ్ల్యూలు శ్రావణి,సాయిలక్ష్మి, ఎ.యన్.యమ్. హరిత, పి.ఇ.మేరమ్మ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర -చౌడేపల్లి : మృత్యుంజేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు అభిషేక ప్రియుడు అయిన మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ ల ఆధ్వర్యంలో అభిషేకాలు అర్చనలు గావించారు రాష్ట్రం నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అర్చన అభిషేక పూజల్లో పాల్గొన్నారు వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

అబాకస్ పోటీల్లో విశ్వభారతి విద్యార్థినికి మొదటి బహుమతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమిళనాడు రాజధాని చెన్నైలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఇరగ చరిష్మ మొదటి బహుమతి సాధించింది. చెన్నైకు చెందిన 'అబాకస్ అండ్ మెంటల్ అర్థమెటిక్ టీచర్స్ అసోసియేషన్' వారు ఈ అంతర్జాతీయ అబాకస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన ఇరగ చరిష్మకు నిర్వాహకులు బంగారు పతకం, ప్రశంసాపత్రం అందజేశారు. అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన ఇరగ చరిష్మను సోమవారం విశ్వభారతి పాఠశాల కరస్పాండెంటు దేరంగుల శోభ, ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడంతో పాటు అభినందించారు. చరిష్మను ఆదర్శంగా తీసుకుని ఇలాంటి పోటీల్లో బహుమతులు సాధించాలని వారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు లోని కట్టాలమ్మ దేవస్థానం వద్ద ఉన్న బస్ షెల్టర్ సమీపాన అర్. అండ్. బి స్థలాన్నిఓ వ్యక్తి కబ్జా చేసి చదును చేసి మట్టిని పోసి ఆక్రమించాడు.దీనితో అర్అండ్‌బి ఈఈ రామాంజనేయులు దృష్టికి తీసుకు వెళ్లగా సోమవారం ఆక్రమణను తొలగించారు. ఈ సందర్భంగా అర్అండ్‌బి ఈఈ రామాంజనేయులు మాట్లాడుతూ ఎవరైనా అర్ అండ్‌బి స్థలాలను ఆక్రమిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనితో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

అక్టోబరు 30న శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో అక్టోబర్ 30వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో అక్టోబర్ 31వ తేదీ దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 11 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.దీపావళి ఆస్థానం దీపావళి సందర్భంగా అక్టోబరు 31వ తేదీ రాత్రి 7 గంటలకు తిరుపతి శ్రీగోవిందరాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పించనున్నారు. ఈ సందర్భంగా అమావాస్యనాడు ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకంసేవ, హనుమంత వాహనసేవను టిటిడి రద్దు చేసింది.

ప్రభుత్వ బాలుర మరియు ఉర్దూ హై స్కూల్‌లో జడ్జి లిఖిత ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర మరియు ఉర్దూ హై స్కూల్ లలో పలమనేరు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ లిఖిత ఆకస్మికంగా తనిఖీలను సోమవారం చేపట్టారు. ఆ సందర్భంగా హై స్కూల్ లకు చెందిన విద్యార్థులకు మధ్యాహ్నం వేళల్లో అందించే వంట గదిలను పరిశీలించారు. అలాగే నిత్యవసర సరుకులు నిల్వ ఉన్న గదిలో బియ్యం, కోడిగుడ్లు లను పరిశీలించారు. విద్యార్థులకు భోజనాలు పరిశుభ్రంగా వండి రుచిగా విద్యార్థులకు అందించాలని అక్కడ సిబ్బందికి తెలియజేశారు. కాగా హైకోర్టు ఆదేశాల మేరకు పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పి. శ్రీ నివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈ తనిఖీలను చేపట్టామని జడ్జ్ లిఖిత పేర్కొన్నారు .అయితే ప్రభుత్వ బాలుర హైస్కూల్లో వంటగది పైకప్పు పూర్తిగా దెబ్బతినిందని వంటలు వండేటప్పుడు వర్షపు నీరు అందులో పడే అవకాశం ఉంది కాబట్టి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత ప్రధానో పాధ్యాయునికి జడ్జ్ ఆదేశించారు. అలాగే మధ్యాహ్నం పిల్లలకు వడ్డించే భోజనాలను జడ్జ్ భుజించి రుచికరంగా అందించడం లేదని పూర్తి నాణ్యతను పాటించి రుచిగా భోజనాలను విద్యార్థులకు అందించాలని అక్కడి మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు జడ్జ్ లిఖిత సూచించారు. ఇదేవిధంగా ఉర్దూ హై స్కూల్లో కోడి గుడ్డు కుర్మా సక్రమంగా వ డలేదని అక్కడి నిర్వాహకులకు తెలిపారు. ప్రభుత్వం ఆదేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలని తెలిపారు. కాగా ప్రస్తుతం ఏవైతే తనిఖీలు చేపట్టి పనులను పూర్తి చేయాలని తెలిపాము ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని మరో మారు ఇదే స్కూల్లో తనిఖీలను చేపట్టనున్నామని ప్రస్తుతం తనిఖీలో తెలిపిన పనులన్నీ పూర్తి చేయకపోతే తగు చర్యలను చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ కే.లక్ష్మీపతి. సీనియర్ న్యాయవాది ఎల్.భాస్కర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎమ్మెల్సీ హరి ప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటీశ్వర స్వామి వారిని జనసేన పార్టీ ఎమ్మెల్సీ హరి ప్రసాద్ సోమ వారం దర్శించుకున్నారు. కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం సోమవారం శ్రీకాళహస్తికి విచ్చేసిన జనసేన పార్టీ ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక దర్శనం జరిపించి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కొప్పాల గోపి, జనసేన నాయకులు కుమార్, మహేష్, చిరంజీవి, జానీ భాష, బద్రి, ఆరిఫ్, మహర్షి, హుస్సేన్, లీలాధర్, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్యా నీటి ప్రవాహానికి కొట్టుకు పోతున్న భూములకు

సిమెంటుతో నిర్మాణం చేపట్టాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.ఉమాపతి నాయుడు డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: కౌండిన్యానీటి ప్రవాహానికి కొట్టుకు పోతున్న భూములకు సిమెంటుతో నిర్మాణం చేపట్టాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎ.ఉమాపతి నాయుడుడిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం బాధిత రైతులతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ.... పలమనేరు రూరల్ మండలం లోని మొసలి మడుగు గ్రామ సమీపంలోని కౌండిన్యా నదికి ఇరిగేషన్ డిపార్టుమెంటు గతంలో చెక్ డ్యాం లు నిర్మించారని వర్షాకాలంలో కౌండిన్యానది ప్రవహించునపుడు నదికి ఆనుకుని ఉన్న రైతుల వ్యవసాయ పంటపొలాలపై నెలలు తరబడి బారీ నీటి ప్రవాహము ప్రవహించడం వలన ఈ బారీ నీటి ప్రవాహానికి పంట నష్టాలతోపాటు సారవంతమైన భూములు కూడా కోతకుగురై కొట్టుకుపోయి బండరాళ్లు తేలిపోయి వ్యవసాయానికి పనికిరా కుండా పోతున్నాయని వాపోయారు. ఇలా కొన్నేళ్ళుగా పంటలు వేసి రైతులు నష్టపోతూనేవున్నారని ఈ క్రమంలో అప్పటి ఈ ప్రభుత్వంలో నదిలో నీటి నిలువ కొరకు కొన్ని చెక్ డ్యాములు ఎత్తు పెంచే దశలో ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు పరిశీలించి పక్కనున్న పంటపొలాలపై నీరు వెళ్ళకుండా సిమెంటుతో నిర్మాణం చేపట్టి ఆ తరువాతనే చెక్ డ్యాము ఎత్తు తగినంత పెంచాలని నిర్ణయించారని తెలిపారు. అయితే నిర్మాణం చేపట్టే కాంట్రాక్టులు అవన్నీ మరచి మొదటగా చెక్ డ్యాం ఎత్తును 2 అడుగులు పెంచి పక్కనున్న పంటపొలాలపై ప్రవహిస్తున్న కౌండిన్యానీటికి సిమెంటు నిర్మాణం ఆపేశారని వాపోయారు. అప్పటికే ఎలక్షన్ కోడ్ రావడంతో బిల్లులు రావనే ఉద్దేశంతో అలాగే వదిలేయడంతో అప్పటినుండి గత ఆరేళ్లగా కురుస్తున్న వర్షాకాలంలో అదిక వర్షాలకు కౌండిన్యానదిలో ప్రవహించే నీరంతా పంట భూములపైనే నెలలు తరబడి 15 అడుగుల ఎత్తు నీటి ప్రవాహము ప్రవహించడమే కాకుండా పంట భూములు వ్యవసాయానికి పనికిరాకుండా బండరాళ్లు తేలిపోయి 10 అడుగుల లోతుకు భావులుగా మారి పెద్ద పెద్ద గుంతలు పడి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయని వాపోయారు. ఇప్పటికి ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు చేపట్టలేదని రైతులు పంటలు చేసుకోలేక ఏళ్ళతరబడి పంటలు లేక అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని అప్పటినుండి కూడా సంబంధించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు అర్జీలు కూడా అనేకసార్లు ఇచ్చిన ఇంతవరకు పరిష్కారం లభించలేదని తెలిపారు. ఇప్పటి వరకు నష్టమైన భూములకు నష్టపరిహారం కూడా ఇప్పించి ప్రవాహానికి కొట్టుకు పోయిన భూములు మళ్ళీ వ్యవసాయం చేపట్టేందుకు రైతులకు సహకరించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఇరిగేషన్ డిపార్టుమెంటు జెఇ జయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నాయుడు, మురగేశులు నాయుడు, పుష్పరాజ్, రిటైర్డ్ టీచర్ అర్మగం, యానాది లక్ష్మమ్మ, యానాది కాంతమ్మతో పాటు రైతులు పాల్గొన్నారు.

నడి రోడ్డుపై కారులో అకస్మాత్తుగా మంటలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుఝామున కారు ఇంజిన్‌లో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. మంటలు గమనించిన ప్రయాణికులు కారులో బాబు నుంచి దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రాజమండ్రికి చెందిన 5 మంది కుటుంబ సభ్యులు గోల్డెన్ టెంపుల్ నుంచి స్వస్థలానికి వెళు తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

అధైర్య పడకండి - ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రీయ సేవాసమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం టాటా ట్రస్ట్ సహకారంతో తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని టాటా నగర్ రాస్ క్లస్టర్ నందు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వెంకయ్య బాబు మాట్లాడుతూ మితాహారం క్రమం తప్పని వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. రాస్ సంస్థ ప్రత్యేకించి మహిళలను మొదటి ప్రాధాన్యంగా గుర్తించి టాటా ట్రస్ట్ వారి సహకారంతో గత మూడు సంవత్సరాల చాలా క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ నాగేశ్వర్ మాట్లాడుతూ బరువు తగ్గడం, జ్వరం వస్తుండడం, దగ్గు వస్తుండడం, నిరంతరం తలనొప్పి, మూత్రనాళంలో రక్తం రావడం, నీరసంగా ఉండడం వంటి కారణాలు వస్తున్నప్పుడు డాక్టర్‌ని సంప్రదించి వారి సలహాలు సూచనలు మేరకు మందులు వాడాలన్నారు. అనంతరం 150 మందికి బీపీ,

షుగర్, హెపటైటిస్, నోరు, రొమ్ము, గర్భసంచి సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ఆసుపత్రి సిబ్బందితో పాటు రాస్ సిబ్బంది, ధనలక్ష్మి, సత్యనారాయణ, జమునారాణి, శశికళ, రేఖారాణి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన

వాగ్దానాలను అమలు చేయాలి

ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ మున్నా

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కో-కన్వీనర్ మున్నా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మున్న మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్నటువంటి అమ్మ ఒడి వసతి దీవెన, విద్యాదీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని అలాగే ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థుల కోసం చేసినటువంటి వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను నేరుగా కళాశాల యాజమాన్యాల అకౌంట్‌లోకి జమ చేస్తామని చెప్పినటువంటి మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా మూడు నెలలు పైపడుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎక్కడా కూడా విద్యార్థుల పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ప్రస్తావన తీసుకుని రాలేదు అన్నారు. డిగ్రీ బీటెక్ చదువుతున్నటువంటి విద్యార్థులకు డిసెంబర్ నెల నుండి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు ఫీజులు కడితేనే పరీక్షలు రాయనిస్తామని మొండివైఖరి వ్యక్తం చేస్తున్నాయి. కావున విద్యాశాఖ మంత్రినారా లోకేష్ వెంటనే చొరవ తీసుకొని విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని వారు కోరారు. లేనియెడల విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, సంజయ్ విగ్నేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

కరణం వారి పల్లిలో చిరుత సంచారం..?

- భయం గుప్పిట్లో గ్రామస్తులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని కాకతీయ పంచాయతీ కరణం వారి పల్లిలో చిరుత సంచరిస్తున్నట్లుగా గ్రామస్తులు గుర్తించి భయాందోళన చెబుతున్నారు గ్రామంలోని రాజమ్మ అనే మహిళ సోమవారం తెల్లవారుజామున గ్రామానికి సమీపంలోని తమ బోరుబావి వద్దకు వెళ్ళింది. ఓ మామిడి తోటలో చిరుత సంచరిస్తున్నట్లుగా అడుగులు ఉండడంతో గట్టిగా కేకలు వేసింది. వెంటనే గ్రామస్తులు తోటలోకి వెళ్లి చూడగా చిరుత దాని పిల్ల అడుగుజాడలు కనిపించాయి. దీంతో కరణం వారి పల్లి గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఏబిఓ రామయ్య, ఎఫ్‌బిఓ యువరాజులు సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. ఆ అడుగులు చిరుతవి కాదని హైనా లేకుంటే రేసు కుక్క అడుగులని వారు గ్రామస్తులకు తెలియజేశారు. దీంతో గ్రామస్తులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ కొండరిలో పులి గిలి ఇంకా ఉంది.